# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

prajakshetram.in

సంపుటి - 01 | సంచిక - 201 | హైదరాబాద్ | సోమవారం | 04- 11 -2024 | పేజీలు - 6 | వెల.4/-



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా

రిపోర్టర్లు కావలెను

అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459


## సంక్రాంతి తర్వాత సన్న బియ్యం

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

సూర్యాపేట నవంబర్ 03 (ప్రజాక్షేత్రం):

సన్నబియ్యంపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే ఈసారి ధాన్యం ఎక్కువగా పండిందని తెలిపారు. 150 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతులు పండించారని అన్నారు. సంక్రాంతి తర్వాత రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తామని ప్రకటించారు. ఆదివారం సూర్యాపేటలో మిగతా 2లో...




## రైతులను రోడ్డున పడేసిన రేవంత్ సర్కార్

సిద్దిపేట, నవంబర్ 03 (ప్రజాక్షేత్రం):



తెలంగాణ రైతును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రోడ్డును పడేశారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. ఆదివారం సిద్దిపేటలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. తడిసిన వడ్లను ఈ ప్రభుత్వం కొనుగోలు చేయడం లేదన్నారు. అయితే ఇదే కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు.. నాటి బీఆర్ఎస్ ప్రభుత్వంపై తడిసిన వడ్లు కొనుగోలు చేయ్యాలంటూ తీవ్ర ఒత్తిడి చేసిన విషయాన్ని ఈ సందర్భంగా హరీశ్ రావు గుర్తు చేశారు. ప్రతి పక్షంలో ఉన్నప్పుడు అలా.. అధికారంలో ఉన్నప్పుడు ఇలా వ్యవహరించడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి వైఖరిపై ఆయన నిప్పులు చెరిగారు. రైతు బంధు, వడ్లకు బోనస్ ఎందుకు ఇవ్వడం లేదని రేవంత్ సర్కార్‌ను ఈ సందర్భంగా ఆయన నిలదీశారు. కల్లాల వద్ద వడ్ల కొనుగోళ్ల కోసం మిగతా 2లో...

## మోదీ పేరు మాకు బోర్ కొట్టేసింది



వయనాడ్ నవంబర్ 03 (ప్రజాక్షేత్రం):

వయనాడ్ కాంగ్రెస్ అభ్యర్థి, తన సోదరి ప్రియాంక గాంధీ తరఫున ఆదివారంనాడిక్కడ జరిగిన ఎన్నికల ర్యాలీలో రాహుల్ గాంధీ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. మోదీ అంటే తమందరికీ బోర్ కొట్టిందన్నారు. ఆయన పేరు లేకుండా తన ప్రసంగం కొనసాగించాలని అనుకుంటున్నానని చెప్పారు. ప్రియాంక గాంధీతో కలిసి రాహుల్ ఈ ర్యాలీలో పాల్గొన్నారు."నా ప్రసంగాన్ని మోదీపై ఫోకస్ చేయకుండా ఓటర్లను తన కుటుంబ సభ్యులుగా సంబోధించి మాట్లాడటానికే ప్రాధాన్యత ఇవ్వదలచాను. నా సోదరి ఇప్పటికే మోదీ పేరు ఒకసారి ప్రస్తావించింది. రెండోసారి ఆయనను ప్రస్తావించడం ఎందుకు? ఆయనంటే మాకు బోర్ కొట్టేసింది" అని రాహుల్ మిగతా 2లో..

# నాలుగు రోజులకో జర్నలిస్టు హతం

- చాలా కేసుల్లో శిక్షలు పడని వైనం
- యునెస్కో నివేదిక స్పష్టం

హైదరాబాద్ నవంబర్ 03 (ప్రజాక్షేత్రం):

2022-23లో ప్రతి నాలుగు రోజులకు ఒక జర్నలిస్ట్ మరణించాడని, జర్నలిస్టుల హత్యలకు సంబం ధించిన చాలా కేసుల్లో శిక్షలు పడటం లేదని యునెస్కో స్పష్టం చేసింది. యుఎన్ ఎడ్యుకేషనల్, సైంటిఫిక్ అండ్ కల్చరల్ ఆర్గనైజేషన్ (యునెస్కో) శనివారం నివేదిక విడుదల చేసింది. జర్నలిస్టుల మరణాలు 38 శాతం పెరిగాయని, వీటిని ఆపాలని ప్రభుత్వాలను కోరింది. జర్నలిస్టుల మరణాలు పెరుగుదల "ఆందోళనకరం" అని నివేదికలో స్పష్టం చేసింది. "సత్యాన్ని అనుసరించడం, వారి కీలకమైన పనిని చేస్తున్నందుకు మిగతా 2లో..




## త్వరలోనే న్యూఎనర్జీ పాలసీని తీసుకొస్తాం

- డిప్యూటీ సీఎం భట్టి

యాదాద్రి భువనగిరి నవంబర్ 03 (ప్రజాక్షేత్రం):

వచ్చే ఏడాది మే నాటికి యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌ను పూర్తి చేసి 4వేల మెగావాట్ల విద్యుత్తును గ్రిడ్డుకు అనుసంధానం చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి అన్నారు. ఆదివారం యాదాద్రి మిగతా 2లో...



## లక్డారంలో క్రషర్లు లేకుండా చూస్తా...

- ఎంపీ రఘునందన్ రావు



పటాన్ చెరు నవంబర్ 03 (ప్రజాక్షేత్రం):


క్రషర్ల కేంద్రంగా మారిన పటాన్ చెరు మండలం లక్డారంలో వాటిని తొలగించడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఎంపీ రఘునందన్ రావు అన్నారు. పటాన్ చెరు బిజెపి మండల అధ్యక్షుడు వీరేశం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. లక్డారం లో క్రషర్లు లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ విషయంలో గ్రామస్తులంతా ఐక్యంగా ఉండాలని సూచించారు. ఒకటి రెండు గా ఉన్న క్రషర్ల సంఖ్య 34 కు చేరడం ఆందోళన కలిగిస్తుందన్నారు. రేపటి నుంచి తన పని మొదలు పెడతానని, పొల్యూషన్ కంట్రోల్, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.అధికారులని గ్రామానికి తీసుకుని వస్తా, ఇదే గ్రామస్తుల సమక్షంలో క్రషర్ల తొలగింపుకు ప్రయత్నిస్తానని చెప్పారు. క్రషర్లు తో ఈ ప్రాంతం మొత్తం మిగతా 2లో...

## రేవంత్ రెడ్డి ప్రభుత్వం పతనానికి కడియం శ్రీహరే సూత్రధారి అవుతారు

- బీఆర్ఎస్ నేత, మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్య మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు.

హైదరాబాద్ నవంబర్ 03 (ప్రజాక్షేత్రం):

బీఆర్ఎస్ నేత, మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్య మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరిని టార్గెట్ చేస్తూ హాట్ కామెంట్స్ చేశారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్‌లో గెలిచి కాంగ్రెస్‌లో చేరిన పదిమంది ఎమ్మెల్యేల్లో అతిపెద్ద



మోసగాడు కడియం శ్రీహరినే అని అని సంచలన వ్యాఖ్యలు చేశారు. కడియం శ్రీహరి పొగరుతో మిగతా 2లో...

## మహిళలకు ప్రతి నెల రూ. 2,100 : అమిత్ షా



రాంచీ నవంబర్ 03 (ప్రజాక్షేత్రం):

జారండ్‌లో మహిళలకు ప్రతి నెల రూ. 2,100 ఇస్తామని కేంద్ర మంత్రి అమిత్ షా హామీ ఇచ్చారు. జారండ్ అసెంబ్లీ ఎన్నికల కోసం భారతీయ జనతా పార్టీ సంకల్ప్ పత్ర (మ్యానిఫెస్టో)ని ఆవిష్కరించిన కేంద్ర అమిత్ షా, రాష్ట్ర భవిష్యత్తు కోసం ఈ ఎన్నికల కీలక ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. రాంచీలో జరిగిన ఓ కార్యక్రమంలో షా మిగతా 2లో..

## రైతులు పండించిన ప్రతి వడ్ల గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది



- రాష్ట్ర మంత్రి సీతక్క

ములుగు నవంబర్ 03 (ప్రజాక్షేత్రం):

రైతులు పండించిన ప్రతి వడ్ల గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ఆదివారం ములుగు జిల్లా కేంద్రంలోని పాల్ సబ్ పల్లి రోడ్డులో ప్రాథమిక మిగతా 2లో...

# వరుస చోరీలతో బెంబేలు

- మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో వరుస చోరీలతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు.
- ఇళ్లతో పాటు కిరాణ డబ్బాలకు కన్నాలు
- పోలీసుల నిఘా కరువు

ధరూరు, నవంబరు 3 (ప్రజాక్షేత్రం) :

మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో వరుస చోరీలతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. కిరాణ డబ్బాలతో పాటు వ్యవసాయ పొలాల వద్ద ఉన్న కేబుల్ వైర్లు, ఎద్దులు, ద్విచక్ర వాహనాలను లక్ష్యంగా చేసుకుని రాత్రి వేళ గుర్తు తెలియని దుండగులు దొంగతనాలకు పాల్పడుతుండటంతో ప్రజలు, వ్యాపారులు భయభ్రాంతులకు గురవుతున్నారు. శుభ కార్యాలయాలకు, ఇతర పనుల నిమిత్తం ఇళ్లకు తాళాలు వేసి తిరిగి వచ్చేలోపు చోరీలు జరుగుతుండటంతో భయాందోళన చెందుతున్నారు. సంవత్సర కాలంగా వివిధ రకాల చోరీలు జరుగుతున్నా వాటి పరిష్కారంలో ఎలాంటి పురోగతి కనపడం లేదని ఆయా గ్రామాల, ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.ఆరు నెలల క్రితం మండలంలోని జాంపల్లి కాల్వ సమీపంలో నెట్టెంపాడు ప్రధాన కాల్వ వెంట ఉన్న మోటార్లకు అమర్చిన కేబుల్ వైర్లను గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లారు. స్టాటర్ల నుంచి కాల్వలో ఉన్న మోటార్లకు ఉన్న కేబుల్‌ను దొంగలు అపహరిస్తున్నారు. ఇలా రెండు, మూడు నెలలకోసారి వైర్లను అపహరించుకుపోవడంతో ఎంతో నష్టపోతున్నామని రైతులు వాపోతున్నారు. ఈ విషయంపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా ఎలాంటి పురోగతి లేదని వారంటున్నారు.దిచక్ర వాహనాలే లక్ష్యంగా ధరూరు మండల కేంద్రంలో గత 15 రోజుల క్రితం ఇంటి ముందు ఉంచిన ద్వచక్రవాహనాన్ని అర్ధరాత్రి దుండగులు అపహరించుకు పోవడంతో యజమాని పోలీసులకు ఫిర్యాదు చేశారు. చోరీ చేసిన వాహనాలను కర్ణాటక, ఆంధ్రా సరిహద్దులను దాటించి అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు.



పాఠశాలల్లో సైతం వదలని దొంగలు

ధరూరు మండలంలోని పలు పాఠశాలల్లో గతంలో వచ్చిన వరుస సెలవుల కారణంగా గుర్తు తెలియని దుండగులు చోరీలకు పాల్పడుతున్నారు. గత నాలుగు నెలల క్రితం మాన్నాపురం పాఠశాలలో వంటి గది తాళాలు పగులగొట్టి నిల్వ ఉంచిన సరుకులు చోరీ చేశారు. వేసవి సెలవుల్లో తరగతి గదుల తాళాలు పగులగొట్టి ఫ్యాన్లను చోరీ చేశారు.రాత్రివేళ గస్తీ నిర్వహిస్తున్నాం –అబ్దుల్ షుకూర్, ధరూరు ఎస్ఐమండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో సిబ్బందితో రాత్రివేళలో గస్తీ నిర్వహిస్తున్నాం. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. గతంలో ఎద్దుల దొంగతం కేసులో నిందితులను రిమాండ్‌కు పంపించాము. ప్రజలు నిర్భయంగా తమకు ఫిర్యాదులు ఇస్తే వాటి ఆధారంగా నిందితులను పట్టుకునేందుకు కృషి చేస్తాం.

## మోదీ పేరు మాకు బోర్ కొట్టేసింది

మెదటిపేజీ తరువాయి

అన్నారు. తాను ఇంతవరకూ ఇతరుల కోసం ప్రచారం చేస్తూ వచ్చానని, అయితే ప్రియాంక కోసం ప్రచారం చేయడం మాత్రం ఇదే మొదటిసారి అని చెప్పారు.

### వయనాడ్‌కు బెస్ట్ ఎంపీ అవుతుంది

ప్రియాంకను గెలిపిస్తే వయనాడ్‌కు ఉత్తమ ఎంపీ ఆమె అవుతుందని రాహుల్ ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే ఆమె ప్రజల జీవితాలను ఎలా మెరుగుపరచారని, ఫుడ్ ప్రాసెసింగ్, స్టోరేజ్, పర్యాటకం, మౌలిక వసతుల కల్పన వంటి రంగాలపై తగిన ప్రణాళికలపై దృష్టి సారించిందని చెప్పారు. ప్రియాంక వంటి చెల్లెలు ఉంటటం తన అదృష్టమని, ఇప్పుడు వయనాడ్ ప్రజలకు కూడా మంచి చెల్లెలు దొరకడం అదృష్టమని, ఆమె చెల్లిగా, తల్లిగా, కూతురుగా అండగా ఉంటారని, వయనాడ్‌కు ఉత్తమ ఎంపీగా నిలుస్తారని అన్నారు. ప్రియాంక గాంధీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, కేరళ పీసీసీ అధ్యక్షుడు కె.సుధాకరన్, కాంగ్రెస్ ఎంపీ కె.సురేష్, ఎమ్మెల్యే టి.సిద్ధిఖి తదితరులు పాల్గొన్నారు. యూపీలోన రాయబరేలి నియోజకవర్గాన్ని ఉంచుకుని వయనాడ్ సీటును రాహుల్ ఖాళీ చేయడంతో అక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. దీంతో ప్రియాంక తొలిసారిగా వయనాడ్ ఉపఎన్నికల అభ్యర్థిగా ఎన్నికల బరిలోకి దిగారు. నవంబర్ 13న వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నిక జరుగనుంది.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వం పతనానికి కడియం శ్రీహరే సూత్రధారి అవుతారు

మెదటిపేజీ తరువాయి

మాట్లాడుతు న్నా డని మండిపడ్డారు. నమ్మక ద్రోహి, జిత్తులు మారి నక్కగా కడియం శ్రీహరికి పేరుందని తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. కడియం శ్రీహరికి కేటీఆర్ మీద విమర్శలు చేసేంత స్థాయి లేదని అన్నారు. పది నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం మీద ప్రజల్లో వ్యతిరేక మొదలైందని తెలిపారు. ప్రభుత్వం విఫలం అయిందని అన్నారు. త్వరలో కేటీఆర్ పాదయాత్ర చేయబోతున్నారని వెల్లడించారు. కేటీఆర్ మీద అసత్య ఆరోపణలు చేస్తున్న కడియం శ్రీహరికి.. సీఎం రేవంత్ రెడ్డి అపాయింట్మెంటే దొరకడం లేదని ఎద్దేవా చేశారు. పార్టీలు మారడంలో కడియం శ్రీహరి మెరుపు వీరుడు, ఎన్టీఆర్, చంద్రబాబు, కేసీఆర్‌కు వెన్నుపోటు పొడిచిన వీరుడు కడియం.. రేపు రేవంత్ రెడ్డికి కూడా వెన్నుపోటు పొడుస్తాడని అన్నారు. కేసీఆర్‌కు ఎవరూ చేయని నమ్మకద్రోహం కడియం శ్రీహరి చేశాడని మండిపడ్డారు. మలేషియా, సింగపూర్‌కు హవాలా ద్వారా డబ్బులు పంపించి తన కూతురు, అల్లుడు ద్వారా ఆస్తులు కొనుగోలు చేశారని ఆరోపించారు. 1992లో రాజకీయాలకు వచ్చినప్పుడు నీ ఆస్తి ఎంత ఇప్పుడు మీ ఆస్తి ఎంత అని అడిగారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పతనం కావడానికి కడియం శ్రీహరి సూత్రధారిగా అవుతాడని తీవ్ర ఆరోపణలు చేశారు. నమ్మకంతో నిన్ను గెలిపించిన ప్రజలకు మోసం చేసినందుకు ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని తాటికొండ రాజయ్య డిమాండ్ చేశారు.

## రైతులు పండించిన ప్రతి వడ్ల గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

మెదటిపేజీ తరువాయి

వ్యవసాయ సహకార సంఘం 1000 ఎంటి గోదాంను మహబూబాబా ద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర, పి ఎస్ సి ఎస్ చైర్మన్ సత్తి రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ రవి చందర్ లతో కలిసి మంత్రి సీతక్క ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి వడ్ల గింజను ప్రభుత్వం కొనుగోలు చేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని తెలిపారు. ములుగు ప్రాంతం లో చాలా మంది రైతులు ఎక్కువ ధాన్యాన్ని పండించడం జరుగుతుందని , పండించిన పంటను దృష్టిలో ఉంచుకొని ములుగు ప్రాంతంలో ఎక్కువ సంఖ్యలో గోదాం లు ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. రైస్ మిల్లర్లు, పిఎసిఎస్ కేంద్రాలు సమన్వయంతో రైతులు పండించిన పంటను కొనుగోలు చేసి రైతులకు మేలు చేసే విధంగా చూడాలని అన్నా రు. ములుగు ప్రాంతంలో ధాన్యం రావడానికి కొంత ఆలస్యం అవుతున్న ప్పటికీ అధికారులు పకడ్బందీ ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని సూచించా రు. రాబోయే రోజుల్లో ములుగు ప్రాంతంలో అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏకకాలంలో ప్రారంభించడం జరుగుతుందని , త్వరలోనే రైతులకు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అదేవిధంగా ఎక్కడైతే గోదాం నిర్మాణం అవసరం ఉంటుందో రైతులు జిల్లా కలెక్టర్ కు తెలియ జేయాలని పేర్కొన్నారు. ములుగు ప్రాంతంలో ఉపాధి హామీ పథకం పను లలో భాగంగా రైతులకు ఉపయోగపడే పనులను చేసే దిశగా చూడాలని, చెక్‌డ్యాంల నిర్మాణం వంటి పనులు చేయాలని అన్నారు. వీటి కోసం దాదాపు రాష్ట్ర వ్యాప్తంగా రూ. 1370 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వ ం కేటాయించిందని అన్నారు. ఐటీడీఏ నుంచి రూ. 50 కోట్ల రూపాయ లను కేటాయించడం జరిగిందని, పంచాయతీ రాజ్ విభాగం నుంచి సీసీ రోడ్స్ నిర్మాణం వంటి పనులు గుర్తించడం జరిగిందని తెలిపారు. ఉపాధి హామీ పనులపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపెట్టాలని , గ్రామాలలోని ఉపాధి హామీ కూలీలకు పని దినాలు కల్పించడంతోపాటు, చేసే ప్రతి పని అందరికీ ఉపయోగకరంగా ఉండాలని, పనుల విషయంలో నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలని అన్నారు. ఉపాధి హామీ పథకం కూలీల జీవన ప్రమాణాలను పెంపొందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు చేపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేష్, డి సి ఓ సర్దార్ సింగ్, పి ఎస్ సి ఎస్ వైస్ చైర్మన్ రాజు, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షుడు బాదం ప్రవీణ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి తర్వాత సన్న బియ్యం

మెదటిపేజీ తరువాయి

మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి పర్యటించారు. ఈ సంద ర్భంగా మంత్రి ఉత్త మ్ మాట్లాడుతూ... భారతదేశం లోనే ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను తమ ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. ఈ స్కూల్‌లో 4వ తరగతి నుంచి 12వ తరగతి వరకు క్లాసులు జరుగుతాయని ప్రక టించారు. గరిడేపల్లి మండలం గడ్డిపల్లి రావడం చాలా సంతోషంగా ఉంద ని అన్నారు. ఇక్కడి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సభ్యులు కారు.. వీరంతా తమ కుటుంబ సభ్యులు అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## రైతులను రోడ్డున పడేసిన రేవంత్ సర్కార్

మెదటిపేజీ తరువాయి

రైతులు ఎదురు చూస్తున్నారని హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. వడ్ల కొనుగోలు కోసం కేంద్రాలను త్వరగా ప్రారంభించాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు సమస్యలను పరిష్కరిం చ డంలో ఈ రేవంత్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ధ్వజమెత్తారు. రైతుల పరిస్థితి గాల్లో దీపంలాగా మారిందన్నారు. రైతులకు వడ్ల కోసం మంచి బస్తాలు సైతం ఈ ప్రభుత్వం అందించడం లేదంటే.. ఈ ప్రభుత్వ పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థమవుతుందని తెలిపారు.రేవంత్ ప్రభుత్వానికి రైతుల మద్దతు కావాలి.. కానీ వారు పండించే వడ్లకు మాత్రం కనీస మద్దతు ధర ఎందుకు ఇవ్వరని ప్రభుత్వాన్ని ఈ సంద ర్భం గా మాజీ మంత్రి హరీష్‌రావు సూటిగా ప్రశ్నిం చారు. ఎన్నికల ముందు.. క్వింటాకు రూ. 500 బోనస్ ఇస్తానని ఇదే రైతులకు ఇదే రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారన్నారు. కానీ ఆ హామీ నేటికి అమలు కావడం లేదని చెప్పా రు. అయితే ప్రభుత్వం రైతులకు ఇస్తున్న బస్తాలు నాణ్యత లేకపోవడం తో.. క్వింటాకు రూ. 1000 మేర రైతు నష్ట పోతున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. అలాగే రైతులకు కనీస గిట్టుబాట ధర కూడా రావడం లేదంటూ రైతులు ఆందోళన చెందు తన్నారని ఈ సందర్భంగా హరీశ్‌రావు పేర్కొన్నారు. వడ్ల రైతుల పరిస్థితు లపై వెంటనే సమీక్ష నిర్వ హించి.. చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో నేటికి ఎన్ని క్వింటాళ్ల వడ్లు కొనుగోలు చేశారో... అలాగే నేటి వరకు రైతుల నుంచి మీరు ఎన్ని క్వింటాళ్ల వడ్లు కొనుగోలు చేశారో చెప్పాలని ఈ సందర్భంగా రేవంత్ సర్కార్‌ను హరీశ్ రావు డిమాండ్ చేశారు.

## లక్డారంలో క్రషర్లు లేకుండా చూస్తా...

మెదటిపేజీ తరువాయి

దుమ్ముతో నిండి పోతున్నదని, పంటలు పండక పోగా ప్రజలకు ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారని రఘునందన్ రావు అన్నారు. ఎంతవరకైనా కోట్లాది సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. ఇక పోతే ఆదర్శ్ సంసద్ యోజన కింద ఎంపీ గ్రామాన్ని దత్తత తీసుకుని మాజీ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిందేమీ లేదని విమర్శించారు. పదేళ్ల లో కేవలం ఒక్క సారి గ్రామాల్లో మీటింగ్ పెట్టారని, ఆయనకు గ్రామాభివృద్ధి పై చిత్తశుద్ధి ఎక్కడిదని ఎద్దేవా చేశారు. గ్రామస్తుల ఐక్యంగా ఉండాలని, తనను ఎంపిగా గెలిపించడానికి భారీగా ఓట్లు వేసిన ప్రజలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. చెరువుల రక్షణ కోసం ఏర్పడిన హైడ్రా కు తన మద్దతు తెలిపానని, లకుడారం పెద్ద చెరువు లాంటి నీటి వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, పటాన్ చెరు బీజేపీ అసెంబ్లీ కోకన్వీనర్ శ్రీనివాస్, నాయకులు శ్రీకాంత్, చంద్రశేఖర్ గౌడ్ తో పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## త్వరలోనే న్యూఎనర్జీ పాలసీని తీసుకొస్తాం

మెదటిపేజీ తరువాయి

థర్మల్ పవర్ ప్లాంట్‌లో మంత్రుల బృందం పర్యటించిది. ఈ సంద ర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. యాదాద్రి పవర్ ప్లాంట్ స్టేష న్ లోని స్టేజి-1 లో అవుతున్న విద్యుత్ ఉత్పత్తిని గ్రిడ్డుకు అను సంధా నం చేసే కార్యక్రమం విజయవంతంగా జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్తు డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని 2028-29 నాటికి 22,288 మెగావాట్లు అవకాశం ఉంటుందని అంచనా వేశా రు. విద్యుత్తుకు ఇబ్బంది రాకుండా పటిష్టమైన చర్యలు తీసు కుంటు న్నామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా వాతావరణం కలుషితం కాకుండా 20 వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీని ఉత్పత్తి చేయ డానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో న్యూఎనర్జీ పాలసీని త్వరలోనే తీసుకువస్తామని స్పష్టం చేశారు. న్యూ ఎనర్జీ పాలసీని తీసుకురావడంలో మేధావులు విద్యుత్తు నిష్ణాతులతో చర్చించి వారి అభిప్రా యాలు తీసుకొని శాసనసభలో చర్చించి అందరి అభిప్రాయంతో న్యూ ఎనర్జీ పాలసీ తీసుకువస్తామన్నారు.

## నాలుగు రోజులకో జర్నలిస్టు హతం

మెదటిపేజీ తరువాయి

2022-23లో ప్రతి నాలుగు రోజులకు ఒక జర్నలిస్ట్ చంపబడ్డాడు" అని యునెస్కో డైరెక్టర్ జనరల్ ఆడ్రీ అజౌలే తెలిపారు. ఈ నేరాలు తగ్గేలా మరిన్ని చర్యలు తీసు కో వాలని ఆమె ప్రపంచ దేశాలను కోరారు. 2022-23లో సంఘ ర్షణలను కవర్ చేస్తూ మరణించిన వారిలో స్థానిక జర్నలిస్టులు 86 శాతం ఉన్నారని యునెస్కో నివేదిక పేర్కొంది. 2023లో పాలస్తీనాలో అత్యధిక కేసులు నమోదయ్యాయని, 24 మంది జర్నలిస్టులు తమ బాధ్యతలు నిర్వర్తిస్తూ మరణించారని స్పష్టం చేసింది. గతేడాది అక్టోబర్ నుంచి గాజా, ఇజ్రాయిల్, లెబనాన్ లలో మరణించిన జర్నలిస్టుల సంఖ్య 135 కంటే ఎక్కువగా పెరిగింది. గాజా, లెబనాన్‌లలో ఇజ్రాయిల్ యుద్ధాలను కవర్ చేస్తున్నప్పుడు జర్నలిస్టులు ప్రమాదాన్ని ఎదుర్కొన్నారు. ఇజ్రాయి ల్ అధికారులు గాజాలో అల్ జజీరా జర్నలిస్టులను పదేపదే చంపి బెదిరించారు. వీరిని హమాస్ అనుబంధ సంస్థలుగా వారు ఆరోపించారు. 2022-23లో చంపబడిన జర్నలిస్టులలో 14 మంది మహిళలు ఉన్నారు. కనీసం ఐదుగురు 15-24 మధ్య వయస్సులో ఉన్నవారే మరణించారు. ఈ మరణాలపై 2006 నుంచి యునెస్కో గుర్తించిన 85 శాతం కేసులు ఇప్పటికీ అపరిష్కృతంగానే ఉన్నాయి. జర్నలిస్టులను రక్షించడానికి, ప్రపంచవ్యాప్తంగా మీడియా ఉద్యోగులపై నేరాలను పరిశోధించి, విచారించడానికి ప్రభుత్వాలు "అత్యవసర చర్యలు తీసుకోవాలి" అని యుఎన్ సెక్రెటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ పిలుపునిచ్చారు.

## మహిళలకు ప్రతి నెల రూ. 2,100 : అమిత్ షా

మెదటిపేజీ తరువాయి

మాట్లాడుతూ, జారండ్‌లో జరిగే ఈ ఎన్నికలు కేవలం ప్రభుత్వా న్ని మార్చడమే కాదు, జారండ్ భవిష్యత్తును మార్చగలదన్నారు. జారండ్‌లో రూ. 500కే గ్యాస్ సిలిండర్, ఐదేళ్లలో 5 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. జారండ్‌లో ఉమ్మడి పౌర స్మృతి తెస్తామని బీజేపీ మ్యానిఫెస్టోలో పొందుపర్చింది.
ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో అభివృద్ధిపై దృష్టి సారించిన బీజే పీ ప్రభుత్వానికి,
అవినీతి, నిర్వహణ లోపంతో అతలా కుతల మైందని ఆయన పేర్కొన్న ప్రభుత్వానికి మధ్య పూర్తి వైరు ధ్యాన్ని ఆయన ఎత్తిచూపారు. రాష్ట్ర గుర్తింపు, భూమి, మహిళల భద్రతపై రాజీపడే ప్రభుత్వం కావాలా లేక ఈ విలువలను కాపాడే బీజేపీ పరిపాలన కావాలా నిర్ణయించు కోవాలని ఓటర్లకు అమిత్ షా సవాలు విసిరారు.

## దళితుడు చనిపోయిన బెడ్‌ను భార్యతో కడిగించారు..

- ప్రభుత్వ దవాఖానలో అమానుషం

భోపాల్ నవంబర్ 03 (ప్రజాక్షేత్రం):

బీజేపీ పాలిత మధ్యప్రదేశ్‌లోని డిండోరీ జిల్లా ప్రభుత్వ దవాఖాన సిబ్బంది అమానుషంగా వ్యవహరించారు. గాయపడిన రామ్ రాజ్ మరవి (28) చికిత్స పొందిన పడకపై రక్తాన్ని ఆయన భార్య, ఐదు నెలల గర్భిణి అయిన రోషిణి చేత కడిగించారు. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో రావడం తో విమర్శలు వస్తున్నాయి. రామ్‌రాజ్ కుటుంబ సభ్యులకు తమ సమీప బంధువులతో భూ వివాదం ఉంది. ఈ నేపథ్యంలో జరి గిన దాడిలో రామ్‌రాజ్ ఇద్దరు అన్నయ్యలు, తండ్రి మరణిం చగా, రామ్‌రాజ్ గాయాలతో జిల్లా దవాఖానలో చికిత్స పొందు తూ శుక్రవారం మరణించారు. ఆయనకు చికిత్స చేసిన బెడ్‌పై రక్తాన్ని ఆయన భార్య చేత దవాఖాన సిబ్బంది కడిగించారు.



ఆమెకు దవాఖాన సిబ్బంది నీళ్లు ఇస్తూ, ఆదేశాలు ఇవ్వడం కనిపించింది. దీనిపై వివా దం రేగడంతో ఓ వైద్యుడు వివరణ ఇచ్చారు. రోషిణి తన భర్త రక్త నమూనాలను తీసుకున్నారని చెప్పారు. బెడ్‌ను శుభ్రం చేయాలని ఆమెను ఎవరూ కోరలేదన్నారు.

## ఢిల్లీ నేస్తం.. అవినీతి హస్తం..

- కాంగ్రెస్ సర్కారుపై కేటీఆర్ ఆగ్రహం

హైదరాబాద్ నవంబర్ 03 (ప్రజాక్షేత్రం):

కాంగ్రెస్ సర్కారుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆగ్రహం వ్యక్త ం చేశారు. సీతారామ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ పనుల్లో నిబంధనలు ఉల్లంఘించడంపై ఆయన మండిపడ్డారు. అంచనాలను పెంచా రని హాహాకారాలు చేసినోళ్లు, అవినీతి జరిగిందని బురదజల్లిన వారు.. కాళేశ్వరం మీద కక్షగట్టిన రైతుల పొట్టగొట్టినవాళ్లు పాల మూరు రంగారెడ్డి ఎత్తిపోతల మీద పగబట్టి మళ్లీ వలసలకు పచ్చ జెండా ఊపారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రాజె క్టుల మీద విషం కక్కి రాష్ట్రాన్ని ఆగంపట్టించినవాళ్లు.. ప్రజాపాల న అని పొద్దుకు పదిమార్లు ప్రగల్భాలు పలికెటోళ్లు సీతారామ ఎత్తిపోతల పథకంలో అనుమతులు లేకుండానే రూ.1074 కోట్ల పనులకు టెండర్లు ఎలా పిలిచారని నిలదీశారు.సుద్దపూస ముచ్చ ట్లు చెప్పే మీరు ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీల పనుల్లో నిబంధలు ఎలా తుంగలో తొక్కారని ప్రశ్నించారు. ఒక మీటింగ్‌లో త్వరగా టెండర్లు



పిలవాలి అని ఆదేశిస్తారని.. మరో మీటింగ్‌లో ఇదేంటి అంటూ నంగనాచి మాటలు మాట్లాడుతారని ధ్వజమెత్తారు. ప్రాజెక్టు పూర్తి అయ్యి కోటి ఎకరాలకు జీవం పోస్తున్న కాళేశ్వరం పై కమిషన్ లు వేసి విచారణ చేస్తున్న మీపై ఇప్పుడు ఏ కమిషన్ వెయ్యాలని నిలదీశారు. ఢిల్లీ నేస్తం.. అవినీతి హస్తం అంటూ సోషల్ మీడియా వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

- మాజీ ఎమ్మెల్యే నాగేశ్వరరావు గారు డిమాండ్
- 100రోజులు కాదు...300 రోజులు అయ్యాయి... మీ హామీలు ఎప్పటికీ అమలు చేస్తారు?
- విద్య జ్యోతి పథకం కింద ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు మీరు ఇచ్చిన హామీ సంగతి ఎంటి?
- ధాన్యం కొనే వారు లేక రైతులు అష్టకష్టాలు పడుతున్నా...
- కాంగ్రెస్ మంత్రులకు... MLAలకు కనిపించట్లేధా?
- స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్రం మొత్తం గులాబి జెండా ఎగరనుంది



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం ప్రజాక్షేత్రం న్యూస్**

BRS పార్టీపై కాంగ్రెస్ మంత్రులు బాంబులు వేయడం కాదు... కాంగ్రెస్ వాళ్ళే కాంగ్రెస్ వాళ్లపై బాంబులు పేల్చే రోజులు దగ్గరలోనే ఉన్నాయి 2026 జామిలి ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్తారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి రాష్ట్రంలో 32820ఎకరాల్లో మాత్రమే పామాయిల్ విస్తరించింది కెసిఆర్ గారి ప్రభుత్వంలో 194180 ఎకరాల్లో పామాయిల్ సాగు విస్తరించింది ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో లక్ష ఎకరాలకు లక్ష్యం పెట్టుకుంటే కేవలం 18వేల ఎకరాల్లో మాత్రమే మొక్కలు నాటారు కెసిఆర్ ప్రభుత్వంపై నమ్మకంతో రైతులు పామాయిల్ సాగు ప్రారంభించారు...కాంగ్రెస్ ప్రభుత్వం పై విశ్వాసం లేని రైతులు పామాయిల్ సాగుకు మక్కువ చూపడం లేదు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ గారి ముందు చూపుతో తెలంగాణ ఆయిల్ ఫెడ్ కు రు.10కోట్లు నిధులు ఇవ్వడంతో పాటు అప్పారావుపేట ఫ్యాక్టరీ నిర్మాణానికి జాతీయ సహకార అభివృద్ధి సంస్థ(NCDC)తో ప్రభుత్వ పుచికత్తుతో నిధులు సమకూర్చారు అప్పారావుపేట ఫ్యాక్టరీ 2021-2022 సంవత్సరంలోనే 19.32ఓఈఆర్ వచ్చింది....ప్రస్తుతం 19.40 వచ్చింది...దీనికి కారకులైన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ గారికి పామాయిల్ రైతుల తరుపున కృతజ్ఞతలు పామాయిల్ అభివృద్ధికి కెసిఆర్ కృషిని...తామే చేశామని కాంగ్రెస్ మంత్రులు గొప్పలు చెప్పుకుంటున్నారు పామాయిల్ గెలల ధర పెరగడానికి నితీఅయోగ్ వంట నూనెల ఉత్పత్తిలో స్వయం సంవృద్ధి సాధించాలంటే రైతులకు ఆదాయం పెరగాలని సూచించింది.. దీనికి క్రూడ్ పామాయిల్ దిగుమతి సుంకం పెంచాలని కేంద్ర ప్రభుత్వానికి ఆగష్టు 29వ తేదిన సిఫార్సు చేసింది.ఆగష్టు 30వ తేదిన టౌన్ హాల్ యూట్యూబ్ ఛానెల్ లో డా.జయప్రకాష్ నారాయణ గారు నీతి ఆయోగ్ సిఫార్సును ధృవీకరించారు.జనవరి 2024 పార్లమెంట్ సమావేశాల్లోBRS పార్లమెంటరి పార్టీ నాయకుడు నామ నాగేశ్వరరావు గారు పామాయిల్ రైతులను ఆదుకోవాలని ప్రసంగించారు..6వ తేదిన సెప్టెంబర్ 2024న ఖమ్మం వరద నష్టాన్ని పరిశీలించేందుకు వచ్చిన కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివ రాజ్ సింగ్ గారికి వినతి పత్రం ఇవ్వగానే కేవలం మూడు రోజుల్లో(9వ తేది సెప్టెంబర్)దిగుమతి సుంకం పెంచేసారా?వాస్తవాలను దాచి రైతులను మోసం చేసే కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా కొనసాగిస్తుంది...హాఫ్ టైప్(నపుంశక) మొక్కలతో నష్టపోయిన రైతుల పరిస్థితి ఎంటి?కరోనా సమయంలో కూడా రైతులకు రైతు బంధు ఇచ్చి ఆదుకున్న ఘనత కెసిఆర్ గారికి దక్కుతుంది 11నెలలు అవుతున్నా నేటి వరకు ఒక్క రైతుకి కూడా రైతు బంధు రాలేదు..30% రైతులకు రుణమాఫీ జరగలేదు అంటే కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందనీ స్పష్టంగా తెలుస్తుంది ఈరోజు సకలజనులను రోడ్డు ఎక్కించారు.తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి హయాంలో ప్రశాంతంగా,అభివృద్ధిలో అగ్రభాగాన వున్న రాష్ట్రాన్ని దొంగ హామీలతో నాశనం చేశారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో రైఫైనరి ఫ్యాక్టరీ పెట్టాలని డిమాండ్ చేస్తున్నాను ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి మహిళలకు ఇచ్చిన ప్రతి హామి వెంటనే అమలు చెయ్యాలి త్వరలో కేటీఆర్ గారి పాదయాత్ర ఉన్న నేపథ్యంలో...కాంగ్రెస్ పార్టీ వారికి ముచ్చెమటలు పడుతున్నాయి దమ్మపేట మీడియా సమావేశంలో మాట్లాడిన అశ్వారావుపేట నియోజకవర్గ BRS పార్టీ ఇంచార్జీ,మాజీ MLA మెచ్చా నాగేశ్వరరావు ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు రావు జోగేశ్వరరావు,మండల కార్యదర్శి దొడ్డా రమేష్,నియోజకవర్గ నాయకులు సోయం వీరభద్రమ్,దారా యుగంధర్,రావుల శ్రీను,మండల ఉపాధ్యక్షులు గాజుబోయిన ఏసు బాబు,మాజీ సర్పంచ్ లు రూపు సింగ్,ఊయ్యాల చిన వెంకటేశ్వరరావు,నారం రాజు,మాజీ కో ఆప్షన్ ఎంపీటీసీ బుడే,కార్మిక విభాగం మండల అధ్యక్షులు గాజుబోయేన శ్రీనివాసరావు(ఆటో శ్రీను),కార్యదర్శి ధర్మ,పాకనాటి శ్రీను,మండల యువనాయకులు పండు,లాలు,గణేష్,రాజు,మనోజ్,తాల్ల వెంకటేశ్వరరావు,పాశం ప్రసాద్, కౌలురి నాగయ్య,నాగరాజు, నాగేంద్ర,రవి తేజ,భరత్, రమేష్,మద్దెల పుల్లారావు,మురళి,వల్లెపు నాగేశ్వరరావు,కాసిని శ్రీను,అబ్దుల్ జిన్నా,వెలుగోటి ఉమ మహేశ్వరరావు,నడిపల్లి పోలయ్య,కొండముచ్చి నాగు,తదితరులు పాల్గొన్నారు.

### అధికారులు, ప్రజాప్రతినిధులు లేకుండానే

## వరి ధాన్యం కొనుగోలు ప్రారంభం

- మల్కాపూర్ సొసైటీ కేంద్రంలో సంఘటన.
- సొసైటీ చైర్మన్,డైరెక్టర్లు లేకుండానే ప్రారంభం.



**కొండాపూర్ ప్రజాక్షేత్రం నవంబర్ 3**

మండల పరిధిలోని మల్కాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో శనివారం ప్రజా ప్రతినిధులు, అధికారులు కనీసంసంబంధిత సొసైటీ చైర్మన్, డైరెక్టర్లు లేకుండానే ఇంటి దావతుల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్, (టి జి ఐ ఐ సి ) నిర్మల జగ్గారెడ్డి వారు లేకుండానే నిబంధనలు ఉల్లంఘించి ఇష్టానుసారంగా కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. అధికారికంగా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాల్సి ఉండగా వారితో మాకేం పని అనుకున్నట్లు ప్రారంభించిన సీఈఓ తో పాటు నిర్లక్ష్యం వహించిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని మూడు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.


## 34 వార్డ్‌లో పర్యటించిన దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్



**కొబ్బరి తోట, నవంబర్ 3(ప్రజాక్షేత్రం):**

వార్డ్ లో ప్రతి సమస్య పరిష్కరించడం నా బాధ్యత అని స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. 34 వార్డ్ లో ఉదయం 6 గంటల నుంచి 9.30 గంటల వరకు జోనల్ కమిషనర్ శ్రీ మల్లయ్య నాయుడు గారు, పలు విభాగాల అధికారులు, సిబ్బంది తో ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ, కాలువలు, వీధి దీపాలు, మంచి నీటి పై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చుటకు ప్రణాళిక సిద్ధం చేశామని అన్నారు. వార్డ్ పర్యటనలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ దృష్టికి పలు సమస్యలు తీసుకువచ్చారు. ముఖ్యంగా నేతాజీ నగర్ లో నూకాలమ్మ గుడి పునర్నిర్మాణం చేపట్టాలని , కొబ్బరి తోటలో ఆర్చ్, దుర్గాదేవి నిర్మాణం చేయాలని, కొబ్బరి తాటిలో సచివాలయం పక్కన సామాజిక భవనం ఏర్పాటు చేయాలని, భూపేశ్ నగర్ పక్కన సచివాలయం పక్కన ఉన్న స్థలంలో సామాజిక భవనం ఏర్పాటు చేయాలని, లక్ష్మీదేవి పేటలో అమ్మవారి విగ్రహాన్ని ఆధునికరించాలని, కొబ్బరి తోటలో పార్వతి పుత్ర అసోసియేషన్ వినాయక గుడిని ఆర్థిక సాయం చేయాలని ,డాల్ఫిన్ హోటల్ దగ్గర గుడి ఆధునీకరణ, రామకృష్ణ జంక్షన్లో పార్క్ ఆధునీకరణ, యు జి డి కనెక్షలు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టి, పాతబడిన రోడ్లు మరమ్మతులు చేయాలని ,కొబ్బరి తోటలో దోబీ ఘాటు మరమ్మతులు చేసి, సామాజిక భవనం పనులు పూర్తి చేయాలని, పలు ప్రాంతాల్లో ఆర్చ్ లు ఏర్పాటు చేయాలని, శెట్టిబలిజ యాత భవనాలు నిర్మించాలని కోరారు. నిరాశ్రయాలకు భూపేష్ నగర్ లో కేటాయించిన స్థలం వేరొక చోటకి తరలించాలని, బ్రాందీ షాప్ ఏర్పాటు చేయవద్దని కోరారు. కార్యక్రమంలో టిడిపి, బీజేపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు....అనంతం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద గల చేపల మార్కెట్ను మరియు జ్ఞానాపురం ఏర్ని మాంబా ఆలయం సందర్శించారు...

## శిష్టకరణాలు ఐకమత్యంతో ముందుకు సాగాలి!.




**విశాఖపట్నం, నవంబర్ 3(ప్రజాక్షేత్రం):**

సమాజంలో రాజకీయంగా, ఆర్థికంగా వెనుకబడి ఉన్న శిష్టకరణాలు ఐక మత్యంతో ముందుకు సాగి తమ సమస్యలు పరిష్కార మయ్యేట్లు చూసు కోవాలని శిష్టకరణం స్టేట్ ప్రెసిడెంట్ పోలుమహంతి ఉమా మహేశ్వరరావు కోరారు. ఆదివారం కంచరపాలెం శిష్టకరణం అసోసియేషన్ ఆధ్వర్యంలో మధవధార వేణుగోపాల స్వామి దేవాలయం దరి మామిడి తోటలో కార్తీక వనభోజన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ విద్యాపరంగా శిష్టకరణాలు కొంచెం ముందంజలో ఉన్నప్ప టికీ ఆర్థికంగా, రాజకీయంగా తగిన ప్రాధాన్యత లేకపోవడం శోచనీయ మన్నారు. తమను 2009 లోనే దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి బిసి-డి జాబితాలో చేర్చినప్పటికీ, ఇంతవరకు కేంద్రంలో ఓబీసీ జాబితాలో చేర్చలేదని ఆందోళన వ్యక్తం చేశారు. దీని కోసం అందరి సహకారంతో అలుపెరుగని పోరాటం చేస్తున్నామని, త్వరలోనే దీనికి సంబంధించిన శుభవార్త వింటామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కంచరపాలెం శిష్టకరణం అసోసియేషన్ ప్రెసిడెంట్ పిఎన్ మూర్తి పట్నాయక్, కార్యదర్శి బలివాడ హరిబాబు, రాష్ట్ర బీసీ కులాల సమాఖ్య ప్రెసిడెంట్ పి.రామకృష్ణ, సెక్రటరీ నూకరాజు, 33వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు, బెహరా భాస్కరరావు, శిష్ట కరణ యువత వ్యవస్థాపక అధ్యక్షుడు మానాపురం సురేష్, బీజేపీ నాయకురాలు కూరాడ పావని పలువురు శిష్టకరణ ప్రముఖులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ సీజన్లో సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్

- వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన నిర్మల జగ్గారెడ్డి.
- ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో ఒకేసారి 2లక్షల రుణమాఫీ.

**కొండాపూర్ ప్రజాక్షేత్రం నవంబర్ 3**

మండల పరిధిలోని కొండాపూర్, గొల్లపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కేంద్రాల ద్వారా ఆదివారం వరి ధాన్యం కొనుగోలు ప్రారంభించిన టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి






ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. ఖరీఫ్ సీజన్లో సన్న వడ్లకు 500 రూపాయలు కలిపి రైతు ఖాతాలో జమ చెయ్యడం జరుగు తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుం దన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ ప్రదీప్, ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు,మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్. కుమార్, సొసైటీ చైర్మన్లు మాణిక్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి మాజీ ఎంపీపీ మనోజ్ రెడ్డి, మాజీ సర్పంచులు వెంకటేశం,నర్సింలు, మల్లారెడ్డి మాజీ ఎంపీటీసీలు నర్సింహారెడ్డి,భాస్కర్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్ నాయకులు సొసైటీ కార్యాలయం సిబ్బంది,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండానే అర్ధరాత్రి అక్రమ మట్టి రవాణా

- గొల్లపల్లి, గుంతపల్లి శివారులో ప్రభుత్వ భూమిలో నుండి మట్టి తరలింపు.
- రెవెన్యూ అధికారులను నిర్లక్ష్యం ఎందుకు?



**కొండాపూర్ ప్రజాక్షేత్రం నవంబర్ 3**

అక్రమ మట్టి రవాణాలో సంగారెడ్డి జిల్లాలో నెంబర్ వన్ కేరఫ్ అడ్డాగా కొండాపూర్ మండలం మారుతుంది.మూడు రోజుల నుండి గొల్లపల్లి గుంతపల్లి గ్రామాల శివారులో నుండి జెసిబి టిప్పర్ల సహాయంతో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా పరిశ్రమల్లోకి అర్ధరాత్రి పూట ప్రభుత్వ భూముల్లో నుండి మట్టి రవాణా జరుగుతుంది. ఒక రోజైతే ఓకేరెండు రోజుల నుండి అక్రమంగా అనుమతులు లేకుండా మట్టి రవాణా జరుగుతుంటే కొండాపూర్ రెవెన్యూ అధికారులు ఈ అక్రమాలపై నిర్లక్ష్యం ఎందుకు? అందులో రెవెన్యూ అధికారి అనుమతులు ఉన్నాయంటున్న ఆర్.ఐ మహాదేవ్.



**తాసిల్దార్ వివరణ**

గొల్లపల్లి, గుంతపల్లి గ్రామలలో మట్టి రవాణాకు ఏలాంటి అనుమతులు ఇవ్వలేము.అసైన్ భూముల్లో అక్రమంగా మట్టి తరలించిన వారిపై తగు చర్యలు తీసుకుంటాం.

## సున్నం రాంబాబు గారిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే తాటి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజాక్షేత్రం న్యూస్ నవంబర్ 3**



ములకలపల్లి మండలం మామిల్లగూడెం గ్రామంలో మాజీ సర్పంచ్ సున్నం రాంబాబు గారి పెద్ద కుమార్తె సున్నం దుర్గ రాణి గారు ఇటీవల మరణించుగా వారి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపిన అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు గారు వీరితోపాటు నాయకులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్ గుడిసె దగ్ధం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజాక్షేత్రం న్యూస్ :**

షార్ట్ సర్క్యూట్తో పూరిగుడిసె దగ్ధమైన ఘటన అశ్వారావుపేట మండలం ముద్దులమాడలో ఆదివారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ముద్దులమాడ గ్రామానికి చెందిన కాక వజ్రమ్మ పూరి గుడిసెలో ఆదివారం మధ్యాహ్నం ఇంట్లో షార్ట్ సర్క్యూట్తో ఒక్కసారిగా మంటలు చేలరేగాయన్నారు. దీంతో ఇల్లు మొత్తం దగ్ధమైందన్నారు. ఇంట్లో వాళ్ళు ఎవరు లేకపోవడంతో ఇంట్లో నగదు, బియ్యం ఇతర సామగ్రి పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యాయన్నారు తమను అధికారులు ఆదుకోవాల్సిందిగా కోరుచున్నారు వివరాలు తెలియాల్సి ఉంది.

### తెలంగాణ ఉద్యమకారుల సంఘం

## జేఏసీ మండల అధ్యక్షుడిగా లింగయ్య



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజాక్షేత్రం న్యూస్ :**

తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంఘం (జేఏసీ) మండల నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక నేడు స్థానికంగా జరిగింది. ఈ సమావేశంలో జేఏసీ ఉమ్మడి చంద్రుగొండ మండల అధ్యక్షుడిగా గాదె లింగయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎస్కే జాఫర్ను జేఏసీ నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏకగ్రీవ ఎన్నిక పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యమకారుల ఆశయ సాధన కోసం కృషి చేస్తామన్నారు.

# ఉపకార్ కప్ విజేత వాల్తేరు లెవెన్

- యువత మత్తుకు బానిస కావొద్దు
- బహుమతుల ప్రదానోత్సవంలో సీపీ శంఖ బ్రత భాగ్చి
- క్రీడలతోనే మానసిక ఆరోగ్యం
- ప్రముఖ నిర్మాత కంచర్ల అచ్యుత రావు




**ఆరిలోవ, నవంబర్ 3 (ప్రజాక్షేత్రం):**

ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఇండస్ట్రీస్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ చైర్మన్, ఉపకార చార్టిబుల్ ట్రస్ట్ అధినేత, సినీ నిర్మాత కంచర్ల అచ్యుతరావు పెద్ద కుమారుడు స్వర్గీయ యశ్వంత్ బాబు 27 వ జయంతి కార్యక్రమం ఆది వారం ఉదయం ఆరిలోవ పినాకిల్ గ్రౌండ్స్ లో నిర్వహించారు. ప్రముఖ నిర్మాత కంచర్ల అచ్యుత రావు, హీరో ఉపేంద్ర బాబు, కుటుంబ సభ్యులు సుబ్బ లక్ష్మి, సునీత, కిరీటి, పార్ధు యశ్వంత్ బాబు చిత్ర పటానికి పూల మాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆదివారం ఉపకార్ కప్ సీజన్ 2 క్రికెట్ మ్యాచ్ ఫైనల్ మ్యాచ్ క్రాంతి లెవెన్, వాల్తేరు లెవన్ జట్లు మధ్య నిర్వహించారు. క్రీకాకారులకు బహుమతి ప్రదానోత్సవం అంగ రంగ వైభవంగా జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న నగర పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖ బ్రత భాగ్చి విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కంచర్ల అచ్యుత రావు సేవలు గురించి విన్నాను అని గుర్తు చేశారు. ఒక పోలీసు కుటుంబానికి కూడా ఆయన అండగా నిలిచారు. కొవిడ్ సమయంలో కూడా ఆయన ఎన్నో సేవలు చేశారు అని కొనియాడారు. యువతే మన భవిత అన్నారు. క్రీడాకారులు దేశానికి మంచి పేరు తేవాలి అని కోరారు. నేటి యువత గంజాయి, మద్య పానం కి బానిసలు అవుతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు ఏ సమస్యా వున్న తనకు 7995095799 నంబర్ కి సంప్రదించాలి అని కోరారు. మార్పు కార్యక్రమం కింద డి ఎడిక్షన్ ద్వారా మత్తు నుంచి విముక్తి కల్పిస్తున్నాం అన్నారు. యువకులు గంజాయి సేవనం ద్వారా మెదడు దెబ్బ తిని విచక్షణ కోల్పోతారు అన్నారు. ఇంకా మానసిక రోగులుగా తయారు అవుతారు అన్నారు. తల్లి దండ్రులు ఎంతో ఇబ్బంది పడుతున్నారు అని విచారం వ్యక్తం చేశారు. యువతలో ప్రేమ సహజమే కానీ, ప్రేమ విఫలమయ్యి ఆత్మహత్యే శరణ్యం అనుకోవడం సరికాదు అన్నారు. స్వామి వివేకానంద చెప్పినట్టు ఆత్మ విశ్వాసం పెంచుకోవాలి అని కోరారు. సమస్యలు ధైర్యంగా ఎదుర్కోవాలి అన్నారు. తనకు కూడా అడ్వంచర్ స్పోర్ట్స్ అంటే ఎంతో ఇష్టం అన్నారు. అలాగే, పర్వతారోహణ హాబీ అని గుర్తు చేశారు. క్రీడలతో ఆరోగ్యం పెరుగుతుంది అన్నారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించిన కంచర్ల అచ్యుత రావు ను సీపీ ప్రత్యేకంగా అభినందించారు. తదుపరి కార్యక్రమాలకు పోలీసు శాఖ సహకారం అందిస్తాం అన్నారు. జాతీయ క్రికెట్ జట్టుకు విశాఖ నుంచి, ఆరి లోవ నుంచి క్రీడాకారులు ఎంపిక అవుతారు అని ఆశాభావం వ్యక్తం చేశారు. నిర్మాత కంచర్ల అచ్యుత రావు మాట్లాడుతూ, నగర పోలీసు కమిషనర్ శంఖ బ్రత బాగ్చి వచ్చిన తర్వాత నగరంలో శాంతి భద్రతలు మెరుగుపడ్డాయి అని కొనియాడారు. యువత అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుంది అన్నారు. ఈ విధానం నమ్మిన వ్యక్తి సీపీ అని తెలిపారు. ఐ పి ఎల్ తరహాలో ఫ్రాంచైజీ ద్వారా క్రికెట్ జట్లను కొనుగోలు చేసి క్రికెట్ మ్యాచ్ లు నిర్వహించాం అన్నారు. గత ఏడాది 12, ఈ ఏడాది 24 జట్లు పాల్గొన్నాయి అని అన్నారు. ఈ టోర్నమెంట్ ప్రత్యక్ష ప్రసారం చేశాం అన్నారు. దీంతో ఇతర క్రీడాకారులకు ప్రోత్సాహం పెరుగుతుంది అన్నారు. మానసిక ఆరోగ్యం పెరుగుతుంది అన్నారు. ఇంకా బాక్సింగ్, వాలీబాల్, ఫుట్ బాల్ టోర్నమెంట్లు, త్వరలో రెండో సారి టార్గెట్ బాల్ టోర్నమెంట్ కూడా జరుగుతుంది అన్నారు. ఈ టోర్నమెంట్ విజయ వంతంగా నిర్వహించాం అన్నారు. యశ్వంత్ బాబు 27 వ జయంతి వేడుకలలో భాగంగా బహుమతి ప్రదానోత్సవం నిర్వహించాం అన్నారు. ప్రముఖ సినీ హీరో కంచర్ల ఉపేంద్ర బాబు మాట్లాడుతూ, క్రికెట్ టోర్నమెంట్ దిగ్విజయంగా జరగడం అన్నయ్య కూడా శంతోషపడతారు అన్నారు. తన తండ్రి, సీపీ భావాలు కలవడం వల్లనే ఆయనను ముఖ్య అతిథిగా ఆహ్వానించాము అన్నారు. క్రీడాకారులు కి ఇటువంటి టోర్నమెంట్లు ప్రోత్సాహం ఇస్తాయి అన్నారు. ఇరు జట్ల క్రీడాకారులను ఈస్ట్ ఏ సి పి లక్ష్మణ మూర్తి పరిచయం చేసు కున్నారు. క్రాంతి లెవెన్ జట్టు మొదట్ బ్యాటింగ్ చేసి 62 పరుగులు చేసింది. తరువాత బ్యాటింగ్ చేసిన వాల్తేరు లెవెన్ జట్టు వికెట్లు ఏమి నష్టపోకుండా 63 పరుగులు చేసి విజేతగా నిలిచింది. విజేతలకు నగదు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంతో పాటు కిరణ్మయి నృత్య అకాడమీ విద్యార్థులచే వివిధ సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంచర్ల అచ్యుతరావు సమక్షంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీపీ చేతుల మీదుగా విజేతలకు, టీం సభ్యులకు బహుమతులు అందజేశారు. అక్టోబర్ 20 వ తేదీన టోర్నమెంట్ మొదలవ్వడం తెలిసిందే. మొత్తం 24 జట్లు కింద 450 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. విజేత జట్టు వాల్తేరు జట్టుకు రూ. 1.20 లక్షలు ప్రైజ్ మనీ, ట్రోఫీ అందజేశారు. రన్నర్ జట్టు క్రాంతి లెవెన్ జట్టుకు రు. 60 వేలు, తృతీయ బహుమతి గెలుచుకున్న కాశిం లెవెన్ జట్టుకు రూ. 30 వేలు అందజేశారు. డ్రీమ్ జట్టు ఆటగాడు నాగ రాజు, పవన్ బెస్ట్ బ్యాట్స్మన్, బెస్ట్ బౌలర్ రమేష్, బెస్ట్ ఫీల్డర్ గోపి , ఇంకా సాయి అవార్డులు అందుకున్నారు. విశాఖ సౌండ్స్ అండ్ లైట్స్ టీమ్ కి ద్వితీయ బహుమతి కింద రూ. 10వేలు, డూ ఆర్ డై జట్టు కి ప్రథమ బహుమతి కింద రూ. 20 వేలు అందజేశారు. ఈ నెల 25 వ తేదీన జరిగే వైజాగ్ స్టీట్ ప్రీమియర్ లీగ్ లోగో ను సీపీ ఆవిష్కరించారు. ప్రైజ్ మనీ కింద రూ. 5లక్షలు వుంటుందని, పోటీలు అక్కయ్యపాలెం పోర్టు స్టేడియం లో జరుగుతుంది అని నిర్వాహకులు పేర్కొన్నారు. అలాగే, ఏపీ వాలి బాల్ టోర్నమెంట్ కూడా జరుగుతుంది అన్నారు. అతిథులు, టోర్నమెంట్ కి సహకరించిన వారిని శాలువ, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపకార్ ట్రస్ట్ మేనేజర్ సుధీర్ కుమార్, సభ్యులు అరుణ, అనిత, పద్మ, ఎస్ ఎస్ ఎల్ వి క్రియేషన్స్ మేనేజర్ నాగ, తదితరులు పాల్గొన్నారు.

# 48వ వార్డు ఏ ఎస్ ఆర్ నగర్‌లో ఓ ఇంట్లో అగ్నిప్రమాదం

- సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితులు సమీక్షించిన కార్పొరేటర్ గంకల కవిత అప్పారావు
- మహిళకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ఆర్థిక సహాయం చేసి హామీ ఇచ్చిన గంకల
- బాధిత మహిళకు ఆర్థిక సహాయం అందించేందుకు విరివిగా ముందుకు రావాలని గంకల పిలుపు
- ఎమ్మెల్యే,అధికారుల దృష్టికి తీసుకెళ్లి అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చిన గంకల కవిత అప్పారావు



**విశాఖపట్నం, నవంబర్ 3(ప్రజాక్షేత్రం):**

విశాఖ ఉత్తర నియోజవర్గం 48వ వార్డు ఏఎస్ఆర్ నగర్ లో 281 సచివాలయం పరిధిలో వెంకటలక్ష్మి అనే మహిళ ఇంట్లో ఆదివారం ఉదయం ఆకస్మికంగా అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. తక్షణమే సమాచారం అందుకున్న వార్డు కార్పొరేటర్ గంకల కవిత అప్పారావు సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేయించి సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహిళకు అన్నివిధాల ఆదుకుంటామని ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా గంకల కవిత అప్పారావు మాట్లాడుతూ 48వ వార్డు ఏ ఎస్ ఆర్ నగర్ లో ఈరోజు ఉదయం వెంకటలక్ష్మి అనే మహిళ ఇంట్లో అగ్ని ప్రమాదం చోటు చేసుకుందని స్థానికులచే సమాచారం మేరకు తక్షణమే సంఘటన స్థలానికి వెళ్లి మంటలను అదుపు చేసే ప్రయత్నం చేయడం జరిగిందని, అప్పటికే చాలావరకు ఇల్లు కాలిపోవడం, విలువైన సామాగ్రి కాలిపోవడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా మహిళలకు అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందని, బాదిత మహిళలకు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది అని అన్నారు. తక్షణమే ఈ విషయమై ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు దృష్టికి, జీవీఎంసీ, రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళి మహిళకు అన్ని విధాలుగా అండగా ఉంటామని, ప్రభుత్వం తరఫున ఉన్న ప్రతి అవకాశాన్ని ఆమెకు అందజేసే ప్రయత్నం చేస్తానని గంకల కవిత అప్పారావు హామీ ఇచ్చారు. బాధిత మహిళ పరిస్థితి దృష్యా సహాయం చేసేందుకు విరివిగా ముందుకు రావాలని కొరారు. వార్డు ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, వార్డు ప్రజలకు ఎటువంటి ఇబ్బంది ఏర్పడిన తక్షణమే తనను సంప్రదించాలని ఈ సందర్భంగా కోరారు. సంఘటనపై తక్షణమే పర్యటించి పరిస్థితుల సమక్షించిన గంకల కవిత అప్పారావుకు ఎస్ ఆర్ నగర్ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# రక్షణ రంగ ఉద్యోగుల సేవలు స్ఫూర్తి దాయకం

- విద్యతోనే అపారమైన ఉపాధి అవకాశాలు
- విద్యాప్రోత్సాహకాల పంపిణీలో రాగం కిషోర్.....



**ఎన్ ఏ డి జంక్షన్, నవంబర్ 3(ప్రజాక్షేత్రం):**

దేశ రక్షణతో పాటు సామాజిక సేవల్లో నూ పలువురు రక్షణ రంగ ఉద్యోగులు ముందు వరుసలో ఉన్నారని, వారి సేవలు అత్యంత ప్రశంసనీయమని వైజాగ్ సి పోర్ట్ ఎండి. పినాకిల్ హాస్పిటల్స్ చైర్మన్ రాగం కిషోర్ కొనియాడారు . ఆదివారం ఇక్కడ ఎన్ఏడి జంక్షన్ కాకాని నగర్లోని సంఘం భవనంలో ఈస్టన్ నావెల్ కమాండ్ కేటీబీ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యారంగంలో ప్రతిభ చూపిన పలువురు విద్యార్థులకు విద్యా ప్రోత్సాహకాలు అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాగం కిషోర్ మాట్లాడుతూ ఒక వైపు రక్షణ రంగంలో సేవలు అందిస్తూ మరో వైపు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడము అంత సులభతరం కాదన్నారు. ఇక విద్యతోనే అపారమైన ఉపాధి అవకాశాలని కాబట్టి ప్రతి ఒక్కరూ విద్యా రంగంలో వారు కోరుకున్న విధంగా రాణించేందుకు మంచి కృషి తో ముందుకు సాగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. విద్యా ప్రోత్సహకాలు అందించడం వల్ల వారిలో మరింత ప్రతిభ పాఠవాలు వెలికి తీసేందుకు దోహదం చేస్తుందన్నారు. గౌరవ అతిథిగా హాజరైన ఎన్నారై ఆస్పత్రి డీన్ ఆంధ్ర మెడికల్ కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ డాక్టర్ పీవీ సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించడం ఎంతో మంచి శుభ పరిణామమన్నారు. విద్య, జ్ఞానంతోనే దేశానికి మేధావులును అందించగలమన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సంస్థ గౌరవ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ సామాజిక సేవా కార్య క్రమాల్లో భాగంగా ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు కోసం ఇప్పటికే ఉచిత రక్తదాన శిబిరాలు, వైద్య శిబిరాలు నిర్వహించడంతోపాటు ఉచిత యోగా తరగతులు, సైకాలజిస్ట్ సేవలు కూడా సంఘం భవనం లో అందుబాటులో ఉంచామన్నారు. సంఘ అధ్యక్షులు బత్తుల చిరంజీవి, కార్యదర్శి విజనగిరి భాస్కరరావు లు మాట్లాడుతూ పదో తరగతి నుంచి ఇంజనీరింగ్, జే ఈ ఈ, నీట్ విద్యార్థులకు కూడా విద్యా ప్రోత్సాహకాలు అందించామన్నారు. అసోసియేషన్ సభ్యులు సహకారంతో ఆయా కార్యక్రమంలు నిర్వహించడం జరుగుతుంది అని వీరు చెప్పారు. అతిధులు ను సంస్థ కార్య వర్గం సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో జబర్దస్త్ నటులు అప్పారావు, డాక్టర్ రాజేష్, ఆశా ఇంజినీరింగ్ అధినేత బత్తిన శ్రీనివాస్, బి. ఎస్ ప్రకాష్ రావు, కార్య వర్గం సభ్యులు రాజ్ కుమార్, జి. శ్రీనివాస్, బి ఎస్. నాయుడు, ఎస్ రమణ, అప్పలరాజు, విజయ్, రెడ్డిపల్లి యోగిత, వి. వెంకటేష్ పి. రవికుమార్, కిషోర్, అర్ వి అప్పలరాజు, పి. హరీష్, గంగరాజు, జగదీశ్, కె. వెంకటేశ్వర రావు, ఎం ఈశ్వర్ రావు ఎస్. రాజేష్, జి. మహేష్, పి రాజు, పలువురు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు..

## సీతపాలెం బీచ్‌లో యువకుడిని రక్షించిన మత్స్యకారులు

**అచ్చుతాపురం, నవంబర్ 3(ప్రజాక్షేత్రం):**



అచ్యుతాపురం మండలం పూడిమడక వద్ద సీతపాలెం బీచ్‌లో ఆదివారం సముద్రంలో ప్రమాదవశాత్తు పడిన యువకుడిని స్థానిక మత్స్యకారులు రక్షించారు. కొండ ప్రాంతం వద్ద సందడిగా ఉన్న సమయంలో ఓ యువ కుడు కెరటాల తాకిడికి కొట్టుకుపోతుండటాన్ని గమనించి పర్యాటకులు కేకలు వేశారు. సమీపంలో ఉన్న పూడిమడక ప్రాంతానికి చెందిన మత్స్యకారులు వెంటనే స్పందించి బోటుపై వెళ్లి యువకుడిని బయటకి తీసి ప్రాణాలను కాపాడారు.



అయ్యన్నపాలెం గ్రామంలో సత్యసాయి సేవా సంస్థ గ్రామ సేవా కార్యక్రమాలు నిర్వహించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రముఖ వైద్యులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రగుంట మండలం ప్రజాక్షేత్రం న్యూస్:**

చంద్రుగొండ మండలం అయ్యన్నపాల గ్రామంలో భద్రాచలం కొత్తగూడెం జిల్లా శ్రీ సత్య సాయి సేవ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం , నిత్యవసర సరుకుల పంపిణీ, గర్భిణీ స్త్రీలకు శ్రీమంత కార్యక్రమాలు నిర్వహించారు. కొత్తగూడెంలోని ప్రముఖ వైద్యులు ఆధ్వర్యంలో గ్రామంలో 350 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు పోషకాహారాన్ని అందించి శ్రీమంతాలు, గ్రామాల్లోని వృద్ధులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని వైద్యులు ,గ్రామస్తుల మధ్య కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది

## గోర్ బోలిని రాజ్యాంగంలో చేర్చాలి

- ఎల్.హెచ్.పి.ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తేజావత్ గంగాధర్ నాయక్




**మాక్లూర్ నవంబర్ 3 (ప్రజాక్షేత్రం )**


భారతదేశమంతట అత్యధికంగా మాట్లాడుతున్న బంజారా గిరిజనుల గోరుబోలి భాషను రాజ్యాంగంలో చేర్చాలని లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి తేజావ త్ గంగాధర్ నాయక్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....జాతీయ వ్యాప్తంగా భారత దేశంలో అత్యధికంగా ఉన్న బంజారా గిరిజనులు మాట్లాడే గోర్ బోలి భాష ను ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చాలని గుర్తు చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టబోయే కులగణాలలో భాగంగా లంబాడి గిరిజనులు అందరూ మాతృభాషగా గోరుబోలి భాషను ప్రత్యేకంగా చెప్పి నమోదు చేయించుకోవాలని ఈ సందర్భంగా సమస్త బంజారా గిరిజన జాతికి వారు పిలుపునిచ్చారు.

### నవంబర్ 6న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా

## మాదిగల ధర్మ యుద్ధ మహాసభ

- ఎమ్మార్పీఎస్ చేవెళ్ల మండల అధ్యక్షులు ఉరెంట ప్రవీణ్ కుమార్ మాదిగ.

**చేవెళ్ల నవంబర్ 03 (ప్రజాక్షేత్రం):**



రంగారెడ్డి జిల్లా తుక్కగూడలో ఈనెల 6న మాదిగల మహాధర్మయుద్ధ మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ చేవెళ్ల మండల అధ్యక్షులు ఉరెంట ప్రవీణ్ కుమార్ మాదిగ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా మంద కృష్ణ మాదిగ పాల్గొంటారు. తుక్కుగూడ లోని శ్రీకాళహస్తి ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10:30 నిమిషాలకు కార్య క్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మా ర్పీ ఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులు సభ విజయవంతం చేయడా నికి కార్యచరణ చేపట్టాలని కోరారు చేవెళ్ల మలోని ప్రతి గ్రామం నుండి మాదిగలు అధిక సంఖ్యలో తరలి రావాలని ఆయన ఈ ప్రకటనలో పేర్కొన్నారు.


### ఇచ్చిన మాట తప్పని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అభినందనలు తెలిపిన చిన్నమంగళారం గ్రామ ప్రజలు



మొయినాబాద్: నవంబర్ 3 (ప్రజా క్షేత్రం)

మండలంలోని చిన్న మంగళారం నుండి గోపులరం వెల్లె దారిలో వంతెన నిర్మాణం చేస్తా అని గత ప్రభుత్వంలో మాట ఇచ్చిన ఎమ్మెల్యే కాలే యాదయ్య కొంచెం సమయం తీసుకున్న కూడా గ్రామ ప్రజలకు ఇచ్చిన మాట నెరవేచుకున్నారు ముందు కూడా కొంత వరకు పనులు మొదలు పెట్టారు మళ్ళీ మధ్యలో నిలిపి వేయడం జరిగింది. గ్రామస్తులు ఎమ్మెల్యే కలే యాదయ్య దృష్టికి తీసుకువచ్చారు అనంతరం యదావిధిగా నేడు పనులు ప్రారంభం కావడంతో గ్రామస్తులు సంతోషించారు, అనంతరం గ్రామ యువ నాయకులు కాంస్టెడ్ సర్పంచ్ కాండిడేట్ ఆవిషిపేట ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతు చిన్నమంగళారం నుండి గోపులారం ఒక్క కిలోమీటరు దూరంలో ఉన్న ఈసి వాగు వెళ్లేటపుడు రాకపోకలకు ఆటంకం తప్పదు ఈ యొక్క దారిలో గోపులరాం శాంకర్పల్లి మరియు నర్సింగ్ వెళ్ళడానికి అతి దగ్గరలో ఈ రోడ్డు గ్రామ ప్రజలకు ఎంతో వీలుగా ఉంటుంది కాబట్టి గ్రామం తరపున ముందుకు వచ్చి ఎమ్మెల్యే దృష్టికి మరియు కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఇన్చార్జి భీమ్ భారత్ దృష్టికి తీసుకొని వెళ్ళి వంతెన నిర్మాణం పనులు నేడు క్రంటాక్టర్లు బ్రిడ్జి నిర్మాణం తొందరగా పూర్తిచేసి గ్రామస్థులకు అందుబాటులోకి తేవాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు బాలమణి రాములు, వాసుదేవులు, మాజీ ఎంపీటీసీ విజయ యాదయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆంజనేయులు గౌడ్, సీనియర్ నాయకులు నియాజుద్దీన్, గ్రామ పెద్దలు మోహన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ గౌడ్, వెంకటేష్, నరేష్, గోపాల్, నర్సింహులు, రాజు, శివ శెంకర్, మల్లేష్, మల్లేష్, రమేష్, నవీన్ గౌడ్, కృష్ణ, నర్సింహులు, నాగేష్, భూషణం గ్రామ యువకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## షాబాద్‌లో ఉచిత వైద్య శిబిరం




షాబాద్ నవంబర్ 03 (ప్రజాక్షేత్రం):

మండల కేంద్రంలో ఆదివారం బుగ్గరెడ్డి ఆస్పత్రి వారు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి ప్రజలు వచ్చి ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఆస్పత్రి వైద్యులు డా, విజయ, సిబ్బంది సురేష్,కిరణ్,ఫయాజ్,సాయి, చైతన్య పాల్గొన్నారు. ఈ కార్య క్రమానికి స్థానిక సి ఐ కాంతా రెడ్డి, ఎస్ ఐ నవీన్ కుమార్, నాయకులు జె.రాజేందర్ గౌడ్, సీనియర్ నాయకుడు తమ్మాలి రవీందర్, కమ్మరి శ్రీని వాస్, నవీన్ కుమార్, రాం చందర్, రాజేందర్, రాములు, సతీష్ తదితరు లు పాల్గొన్నారు.


## మరకత శివాలయ చైర్మన్ ఆశీస్సులు తీసుకున్న ఈఎస్ఐ హాస్పిటల్ ప్రొఫెసర్ డా. సూర్య ప్రకాష్ రావు



శంకర్ పల్లి నవంబర్ 03 (ప్రజాక్షేత్రం):

శంకర్ పల్లి మండల చందిప్ప గ్రామ శివారులో గల మరకత శివాలయ ఆల్ ఇండియా ప్రచార కమిటీ చైర్మన్ దయాకర్ రాజు సన్నిధానానికి ఆదివారం ఎర్రగడ్డ ఈఎస్ఐ హాస్పిటల్ సీనియర్ ప్రొఫెసర్ డా. సూర్య ప్రకాష్ రావు రావడం జరిగింది. స్వామి సన్నిధానంలో డాక్టర్ ఆశీస్సులు తీసుకున్నారు. మరకత శివాలయానికి ఆలయ చైర్మన్ డాక్టర్ ని ఆహ్వానించారు. సమయం చూసుకొని ఆలయాన్ని సందర్శిస్తానని డాక్టర్ తెలిపినట్టు చైర్మన్ దయాకర్ స్వామి పేర్కొన్నారు.

## డిఎంజెయు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మంద వేణుగోపాల్ గౌడ్



హనుమకొండ నవంబర్ 03 (ప్రజాక్షేత్రం):

డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా జగిత్యాల కు చెందిన మంద వేణుగోపాల్ గౌడ్ ను ఆదివారం హనుమకొండ లో నియమించినట్లు డీఎంజేయు వ్యవస్థాపకులు ఎంపల్లి ముత్తేష్, రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే రాజేంద్రప్రసాద్, బొడ్డు అశోక్,జాతీయ నాయకులు సి ఎస్ రావు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డిజిటల్ మీడియా జర్నలిస్టుల సమస్యలు, హక్కుల కోసం పనిచేయాలని సూచించారు.తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించిన జాతీయ,రాష్ట్ర నాయకత్వానికి వేణుగోపాల్ కృతజ్ఞతలు తెలిపారు.

# పరిశుభ్రతకు నోచుకోని ఎస్సీ హాస్టల్ మరుగుదొడ్లు

- పాములకు తేళ్లకు అడ్డగా మారిన నిరుపయోగంలో ఉన్న బాత్రూంలు
- వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్సీ హాస్టల్ దుస్థితి
- టైఫాయిడ్, డెంగ్యూ, మలేరియా వ్యాధులు వచ్చే అవకాశం
- విద్యార్థులు తల్లిదండ్రుల ఆరోపణలు
- సమస్యల వలయంలో ఎస్సీ నెంబర్ వన్ హాస్టల్






వికారాబాద్ నవంబర్ 03 (ప్రజాక్షేత్రం):

వికారాబాద్ జిల్లా కేంద్రం లోని మున్సిపాలిటీ పరిధిలోని ఎస్సీ నెంబర్ వన్ హాస్టల్ దుస్థితి విద్యార్థులకు అనారోగ్యాలు సంభవించే విధంగా మారిందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపించారు. విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం విద్యార్థులు స్నానాలు చేయడానికి బాత్రూంలకి డోర్లు లేక ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందన్నారు.మరుగుదొడ్లలో బహిర్భూమికి వెళ్ళినప్పుడు దుర్వాసన వచ్చిఅనారోగ్య వచ్చే అవకాశము ఉందని తల్లిదండ్రులు ఆరోపించారు. మరుగుదొడ్లు పరిశుభ్రత లేక దోమలు ఎక్కువై విద్యార్థులకు టైఫాయిడ్, డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధులబారిన పడే అవకాశం ఉందన్నారు.వికారాబాద్ జిల్లా కేంద్రంలోని, మున్సిపాలిటీ పరిధిలో ఎస్సీ నెంబర్ వన్ హాస్టల్లో ఈ దుస్థితిలో ఉంచడం చాలా బాధాకరమన్నారు. నిరుపయోగంగా ఉన్న బాత్రూమ్లలో పిచ్చి మొక్కలు పెరగడం వలన పాములు, తేళ్లకు నివాసం మారే అవకాశం ఉందన్నారు.ప్రమాదం జరిగితే తప్ప అధికారులు పట్టించుకోరా అని ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టల్ ఆవరణలో పిచ్చి మొక్కలు పెరిగి దోమలు ఎక్కువై రాత్రివేళ సమయంలో విద్యార్థులు నీతో అనేక ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం, వారి పిల్లల చదువుల కోసం ఎంతో ప్రయాస పడుతుంటే సంబంధిత అధికారులు మాత్రం అభివృద్ధి విషయంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో అర్థం కావడం లేదని విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు, పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఎస్సీ నెంబర్ వన్ హాస్టల్లో విద్యార్థుల మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉండేవిధంగా చూడాలి అన్నారు. చుట్టుపక్కల ఉన్న పరిసరాలు పరిశు భ్రంగా ఉండే విధంగా చూడాలని కోరారు. నిరుపయోగంగా ఉన్న మరుగుదొడ్లు బాత్రూంలలో పిచ్చి మొక్కలను తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని కోరారు...

# పెండింగ్ బిల్లులు చెల్లించండి మా బాధ ఎవరికి చెప్పుకోవాలి

- గ్రామ గ్రామానమాజీ సర్పంచుల హరి గోస..
- బిల్లులు రాక అవస్థలు పడుతున్న మాజీ సర్పంచ్..

వికారాబాద్ నవంబర్ 03 (ప్రజాక్షేత్రం):


వికారాబాద్ జిల్లా తెలంగాణ అభివృద్ధికి పల్లె సిమలే పట్టు కొమ్మలు. తెలంగాణ అభివృద్ధి పథంలో పయనించాలంటె గ్రామ స్వరాజం తప్పని సరి అంటూ నొక్కి చెప్పిన జాతిపిత మహాత్మాగాంధీ ఆశయాలకు నేటి పాలకులు తిలోదకాలు దిద్దుతున్నారు. రాజకీయ పార్టీల మధ్య పోటీ గ్రామాలను తిరోగమన దిశలో పయాణించేటట్లు చేస్తున్నాయి. గ్రామాల అభివృద్ధి కోసం నిధుల కేటాయింపు విషయంలో పూర్తిగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. నిధులకోసం సర్పంచ్ లు ఎదుర్కొంటున్న బాధ వర్ణనాతీతం. పదవీ కాలం పూర్తి అయి ఆరు నెలలు గడిచినా రాష్ట్ర ప్రభుత్వం చేసిన పనులకు బిల్లులు చెల్లించక పోవడంతో మాజీ సర్పంచ్ లు తీవ్ర మనో వేదనకు గురి అవుతున్నారు. సర్పంచ్ గా గ్రామంలో పేరు ప్రఖ్యాతలు గడిద్దామనుకున్న తాము చివరికి అప్పుల ఊబిలో కూరుకు పోయామని విల విల లాడుతున్నారు. రాష్ట్రంలో ప్రతి గ్రామ పంచాయితీ సర్పంచ్ తాము ఖర్చు పెట్టిన సొమ్ములు చెల్లించే ఊసు ఎత్తక పోవడంతో ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తి తో ఉన్నారు. ఒక్కొక్క మాజీ సర్పంచ్ కి ఐదు నుంచి పది లక్షల వరకు బకాయిలు రావలసి ఉంది. మూడువంతులకు పైగా సర్పంచులు అప్పులు తీసుకు వచ్చి పనులు చేసిన సంఘటనలు ఉన్నాయి. పేద, మధ్యతరగతి నుంచి వచ్చిన సర్పంచులు బకాయిలు రాక పోవడంతో ఆస్తులు అమ్మి అప్పు తీర్చిన సందర్భాలు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం నిధులను విడుదల చేయక పోవడం గ్రామ పంచాయితీల నిర్వహణ కష్టంగా మారింది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కొద్ది పాటి నిధులు కార్మికుల జీతాలకు, ఇతర చిన్న చిన్న పాటి పనులకు సరి పోయాయి.కేంద్ర ప్రభుత్వం గతంలో నేరుగా గ్రామ పంచాయితీలకు ఇచ్చిన సొమ్ములు సైతం నిలిపి వేసింది. పది లక్షలు కు పైగా బకాయిలు రావలసి ఉంది సర్పంచుల ఆవేదన ప్రభుత్వం సకాలం లో చేపట్టిన పనులకు బిల్లులు వస్తాయనే ఉద్దేశం తో పనులు చేశాం. పది లక్షలు వరకు బిల్లులు రావలసి వుంది. మరో నాలుగు లక్షల వరకు మంచి నీటి పంపుల మరమ్మత్తు లకు, విద్యుత్ బల్బుల కొనుగోళ్లు ఇతర చిన్న చిన్న పనులకు ఖర్చు చేసిన సొమ్ము రావలసి ఉంది. ప్రభుత్వం బిల్లులు చెల్లించి మాజీ సర్పంచ్ లను ఆదుకోవాలి.అప్పులోళ్లు ఇంటిచుట్టూ తిరుగుతున్నారు.,



నావబ్ పేట్ మండలంలోని ఎక్ మామిడి మాజీ సర్పంచ్ మొహమ్మద్ రఫీ, గ్రామ పంచాయతీ నిర్వహణ కోసం అండర్ డ్రైనేజ్ కోసం 30 లక్షల రూపాయలు , మోటర్ రిపేరింగ్ కొరకు 10 లక్షల రూపాయలు, సీసీ రోడ్డు కోసం 50 లక్షల రూపాయలు ఎన్ఆర్ఈజీఎస్ మూడు సంవత్సరములైన అయినా ఎంబి రికార్డు కాలేదు , ప్రభుత్వం ద్వారా నిధులు రాకపోవడం తో ఆలస్యమయింది. తమ ఇంటి చుట్టూ అప్పు తీసుకొచ్చినవారు తిరుగుతున్నారు. ప్రభుత్వం ద్వారా రావాల్సిన గ్రామపంచాయతీ నిధులను తక్షణమే విడుదల చేయాలి మాజీ సర్పంచ్ మహమ్మద్ రఫీ ఆవేదన వ్యక్తం చేశారు.

# విషమంగానే విద్యార్థినుల ఆరోగ్యం

- ఇద్దరు విద్యార్థినులు హైదరాబాద్ నిమ్స్‌కు తరలింపు
- అదుపులోకి రాని వాంతులు, విరేచనాలు



వాంకిడి, నవంబరు 03 (ప్రజాక్షేత్రం):

కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలకేంద్రంలోని గిరిజన ఆశ్రమోన్నత పాఠశాల విద్యార్థినుల ఆరోగ్యం విషమం గానే ఉంది. మంచిర్యాలలోని ప్రైవేట్ ఆసుపత్రిలో శైలజ అనే విద్యార్థినికి వెంటిలేటర్‌పైనే చికిత్సలు అందిస్తున్నారు. వాంతు లు, విరేచనాలు అదుపులోకి రావడం లేదు. రోజురోజుకు వాంతులు, విరేచనాలతో అస్వస్తతకు గురవు తున్న విద్యార్థినుల సంఖ్య పెరుగుతూనే ఉంది. బుధవారం నుంచి ఆదివారం వరకు దాదాపు 60మందికి పైగా విద్యార్థినులు వాంతులు, విరేచనాల తో అస్వస్థతకు గుర య్యారు. శనివారం సాయంత్రం ఇద్దరు, ఆదివారం ఉదయం మరో ఇద్దరు విద్యార్థినులు అస్వస్థతకు గురి కావడంతో వారిని వాంకిడి ఆస్పత్రులలో చేర్పించారు. శనివారం మంచిర్యాల, కాగజ్‌నగర్, ఆసిఫాబాద్ ఆసుపత్రులకు తరలిం చిన విద్యార్థినులు ఇంకా కోలుకోలేదు. మంచిర్యాలలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న ఆరుగురు విద్యార్థినుల్లో శైలజ అనే విద్యార్థినికి వెంటిలే టర్‌పై చికిత్స అందిస్తుండగా కుడ్మెతజ్యోతి (9వతరగతి), మహాలక్ష్మి (8వతరగతి) అనే విద్యార్థినుల పరిస్థితి కూడా విష మంగా ఉండడంతో వారిని హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తరలించారు. మరోముగ్గురు విద్యార్థినులకు మంచిర్యాలలోనే చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆసిఫాబాద్ లోని శ్రీనివాస నర్సింగ్‌హోంలో ఇద్దరు, లైఫ్‌లైన్ హాస్పిటల్‌లో నలుగురు, ప్రభుత్వ ఆస్పత్రిలో ఒకరు, కాగజ్‌నగర్ విజేత హాస్పిటల్‌లో ఒకరు, వాంకిడి ఆస్పత్రిలో 14 మొత్తం35 మంది విద్యార్థినులు చికిత్సలు పొందుతున్నారు. విద్యారులు వాంతులు, విరేచనాలతో అస్వస్థతకు గురవుతున్నందున భయందోళనకు గురవుతున్న విద్యార్థినుల తల్లిదండ్రులు తమ పిల్లలను ఇంటికి తీసుకువెళ్తున్నారు. విద్యార్థినులు ఇంటిబాట పట్టడంతో మొత్తం 591మంది విద్యార్థినులకు గాను కేవలం 120మంది విద్యార్థినులు మాత్రమే పాఠశాలలో ఉన్నారు. పాఠ శాలలో విద్యార్థినుల అనారోగ్యాకిని కారణాలు తెలియక విద్యా ర్థినుల తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు. పాఠశా లలో విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అధికా రులు చర్యలు తీసుకోవాలని ఆరోగ్యం విషమంగా ఉన్న విద్యా ర్థినులకు మెరుగైన వైద్యం అందించేలా చర్యలుతీసుకోవాలని విద్యార్థినుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ప్లాస్టిక్ కవర్ వాడకు ప్రాణాలు తీయకు

- జెండర్ టాస్ కమిటీ ప్రొద్దుటూరు



శంకర్ పల్లి నవంబర్ 03 (ప్రజాక్షేత్రం):

పొద్దుటూరు గ్రామంలో పర్యావరణం పరిశుభ్రత అన్న పేరుతో జెండర్ కమి టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంవి ఫౌండేషన్ నాగమణి, ఎమ్మెస్ ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మరియు జెండర్ కమిటీ సభ్యులు నాని భాను ప్రసాద్ మాట్లాడుతూ పర్యావరణం పరిశుభ్రత అనేది మన అందరి బాధ్యత మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ మన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని మన తాత ముత్తాతల నుండి వచ్చే ఆనవాయితీ సంచి వెంట తీసుకుపోయే వారు కాబట్టి అప్పటి వారు ఆరోగ్యంగానూ కాలుష్యరైతంగాను ఉండే వారని కాబట్టి ఆ రోజులను మళ్లీ మనమంతా నిర్మించుకోవాలంటే ప్లాస్టిక్ ను పారదోసి ప్రతి ఒక్కరి దగ్గర ఫోను ఎట్లాగైతే ఉంటుందో అదేవిధంగా గోనె సంచి వంటి దాన్ని ఉపయోగించుకొని ప్లాస్టి క్ను నివారిద్దామని మన ప్రాణాలను కాపాడుకుందామని కాలుష్యరైత సమా జాన్ని నిర్మిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు జడ్పిహె చ్ఎస్ చైర్మన్ ఏనుగు లక్ష్మి, బిల్ కలెక్టర్ మల్లేశం జెండర్ కమిటీ సభ్యులు లేగల భాగ్యమా, చాకలి శిరీష, మానస,నందిని, రేఖ,చందన,కార్తీక్, సతీష్, జశ్వంత్,పవన్ సిద్దు, రోహిత్, సంజన, రాధా,మధుప్రియ తదితరులు పాల్గొన్నారు.